చిత్ర సమీక్షలు

విమల

ది మిరకిల్
కాలేజ్ గర్ల్
ఒన్స్ మోర్ విత్ ఫీలింగ్

క్షీరకు కర్పూరమంటించినట్లు—చక్కని కథాకథనం, వీనులవిందయినా నాటిక మీద నాట్యమాడని భరతసంగీత సల్లాపం, సంప్రదాయసిద్ధంగా నడచిన నటన, శ్రుతి మించని హాస్యరంగులకి ఒకానొక ప్రసిద్ధతమిళ నవలకు తెలుగుతెరమీద రూపకల్పన చేసిన కథ టూకీగా యిది.

అనంతగిరి జమీందారీకి కుంటిజమీందారు (ఒకరు) వారసులు కాగా, వికలాంగుడైన అతను, తన తమ్ముడయిన రాజేశ్వర ప్రసాద్ (గుమ్మడి)కి రాజ్యపాలనాభారం అప్పగిస్తాడు. ఒకానొక సందర్భంలో రాజేశ్వర ప్రసాద్‌ను అసలు జమీందారు మాటామాటావచ్చి గెంటివేస్తానంటాడు. 'సరే నిశ్శేషం చేస్తానో చూడు' అంటాడు రాజేశ్వరుడు. ఆ రాత్రి అనంతగిరి కుంటి జమీందారు హత్య గావింపబడతాడు. ఆ నేరం అనూహ్యం 'నిశ్శేషం చేస్తానో చూడు' అన్నాడుగదా అని రాజేశ్వరప్రసాద్ మీద పడుతుంది. మరణశిక్ష పడుతుంది. రాజేశ్వర ప్రసాద్ భార్య (సంధ్య) కుమిలిపోతుంది. ఎలాగయినా భర్తను చెరసాలలోనుంచి తప్పించాలని—ఆపని చేస్తుంది. ఒక్కసారి భార్యనూ, ఏకైక పుత్రికను కళ్లారా చూసుకోవాలని వచ్చిన రాజేశ్వర ప్రసాద్ ఒంటరిగా బయట ఆడుతున్న తన కన్నకడుపును తీసుకుని పారిపోతాడు. ఎక్కడో అడవుల్లో కాలక్షేపం చేస్తాడు. భర్తతోపాటు, కుమార్తెను కూడా పోగొట్టుకున్నాననుకుంటుంది రాజేశ్వర ప్రసాద్ భార్య. అజ్ఞాతవాసంలో రాజేశ్వర ప్రసాద్ కూతురును కూనపులిగా, నిజాయితీకి మచ్చుతునకగా పెంచుతాడు. ఆమె విమల (సావిత్రి) అనే పేరుతో యుక్తవయస్కురాలవుతుంది. ఆ అడవిలో ఉన్న ఉగ్రసింహుడు (రాజనాల) అనే బందిపోటు ముఠాధిపతి చేత చిక్కిన అనంతగిరిరాణి తమ్ముడు విజయుడు (ఎన్. టి. రామారావు) విమలవెంట వస్తాడు. మున్నుతాను పోలీసుల బారినుండి ఉగ్రసింహుణ్ణి తప్పించి (పౌరాణికంగా) ఇస్తానన్న వరం నిలవచేసుకున్న విమల ఇప్పుడు విజయుణ్ణి విడిచిపెట్టమంటుంది. అది తప్పని కొంగ (!) ఆమాట చెల్లిస్తాడు. దాంతో రాగమాలికల డైలాగుల అనురాగమాలికలద్వారా విమలా విజయులు తమ ప్రణయం లయగీతం చేసుకోవాలనుకుంటారు. కాని రాజేశ్వర ప్రసాదు అందుకు అంగీకరించక ఎటూతోచక తికమక పడి తన కుమార్తె అంటరానిదంటాడు. కాని విజయుడికి అది అభ్యంతరం కాలేదు. ఆయన మనస్సు మారి విమలనిచ్చి పెళ్లిచేసేదాక బ్రహ్మచారిగానే ఉంటానంటాడు విజయుడు.

ఎస్టేటుజమీందార్‌గిరి ఒక రాజబంధువుకు అప్పగించి వెంకటప్పయ్య (రమణారెడ్డి) అనే అల్లాటప్పయ్య ఒకడు రాజరికం చెలాయించడం అమట్టుపట్ల వింతగా ఉంటుంది. అసలు జమీందారు హత్యకు ఈ రాజబంధువు, వెంకటప్పయ్య కారకులు. ఈ సంగతి కథ-చివరికి తేటతెల్లిగా తెలుస్తుంది. ఈ క్రమంలో హంతకి బారినుంచి తప్పించుకుని విమల రాజేశ్వర ప్రసాదు పారిపోయి ఓడ దాటుతూ నదిలో పడి



పక్షిరాజావారి "విమల"లో సావిత్రి.

చిత్రసమీక్షలు

పోయి, క్రమంగా విమల అనంతగిరి రాజ్యానికి చేరుతుంది. తల్లి ఆమెను సొంత తల్లిగా చూస్తుంది. అక్కడే విజయుడూ వుంటాడు. విమలా విజయులు మహారాజు హత్య విషయం పరిశోధనలో గమత్ గమత్ లన్నీ చేసి పడుతున్న క్రమ రక్తి కటిస్తారు. గోపాలం వేషంలో విజయుడికు బబ్లర్ (రేలంగి)తో స్నేహం చేసి అసలు హత్యావిషయం బయటపెట్టించి సి ఐ డీలకు అప్పచెబుతాడు దాంతో కథ నానా అవస్థలూ పడి కంచికి చేరుతుంది.

కథ అతుకులబొంత. అసందర్భాలన్నీ ఎడిట్ చేస్తే ఒక సందర్భం తయారుచేయవచ్చునీ, ఆ సందర్భం ఒక ప్రదర్శనంగా రాణించనూవచ్చునీ 'విమల'నుచూసి అంతా అంగీకరిస్తారు.

మనకున్న సినీసప్తవిజ్ఞానంలో కొంతకొంత త్యాగం చేస్తుంటే వినోదం పుడుతూ వుంటుంది. అలాగే ఆ పద్ధతిమీదే ఈ చిత్రంలోనూ వినోదం పుట్టింది. 'అందరూ హాయిగా నవ్వటం' మన చిత్రాల ఆదర్శం. ఆ నవ్వుకు ప్రయత్నం మన చిత్రాల నిర్మాణం. విమల అలా జనాన్ని నవ్విస్తుంది. కథను విడచి సాముచేసే కలంపుంటే హాస్యం అపారంగా పుడుతుంది. చిత్రంలో రచయిత ముద్దుకృష్ణ ముక్తాయింపులు హాస్యం తోటి కిలకిలా వున్నాయి.

పాటల రచన పాటల బాణీల రచన చక్కగా వుంది. సంగీత దర్శకుడు ఎస్. ఎం. సుబ్బయ్యనాయుడు (అగ్గిరాముడు) వినిపించిన కమ్మని సంప్రదాయ సంగీతం ప్రసన్నోజ్జ్వలమైన భోజనంలా వుందని అనుభవించేవారు చాలామంది వుంటారు. విమలమైన సంగీతం వున్నా గడరాశీ, ఘుమఘుమలతో చెవులకు చవులూరిస్తూ ఆహ్లాదంగా వుంది. 'అంబా కామాక్షీ' కీర్తన, విమలచేసిన జావళీ నృత్యం, యుగళగీతాలు, కేవలం జన మనోభిరామంగా వుండటానికి రెండు హాస్య యుగళగీతాలు—మొత్తంమీద పాటలన్నీ బాగున్నాయి. కొన్ని పాటలు చెవులకే చుట్టాలు కాని, నాలికపై నాట్యమాడవు.

నాయికా నాయకులు సావిత్రి, ఎన్. టి. రామారావు, చాలా చక్కగా నటించారు. వారి నటన రక్తి కట్టడానికి మేకప్ కారుల కృషి కూడా కారణం. వారిద్దరూ దర్శనీయులుగా వున్నారు. రాజేశ్వరం ప్రసాద్ గా గుమ్మడి చాలా హుందాగా నిదానంగా నటించాడు. రేలంగి హాస్యం ఇటీవల మళ్లీ ఈ చిత్రంలో చాలా చురుగ్గా మెరుగ్గా వుంది. రమణారెడ్డి, సూర్యకాంతం, సంధ్య, వి. యస్. శర్మ బాగానే నటించారు. ఛాయాగ్రహణం యింపుగా వుంది.

నిర్మాత, దర్శకుడు యస్. యమ్. శ్రీరాములునాయుడు 'అగ్గిరాముడు' తోరణిలో తీసిన ఈచిత్రం ఒకసారి చూడదగినది.



నల్లపరెడ్డి బ్రదర్స్ వారి 'కన్నకూతురు'లో నాగేశ్వరరావు, అంజలి.



[illegible] వారి 'దీపావళి'లో సావిత్రి, ఎస్. వరలక్ష్మి, రంగారావు, రమణారెడ్డి, వీర,